# నీ ఉద్యోగాన్ని మరియు బడిలో నీ సమయాన్ని దేవున్ని సేవించడానికి ఉపయోగించు


అకుల, ప్రిస్కిల్ల మరియు అపొస్తలుడైన పౌలు తమ జీవనాధారం కొరకు చేతులతో కష్టించి పనిచేశారు.

**ప్రార్థన :** ప్రభువా క్రైస్తవసేవకులకు తరచుగా రెండు పనులు లేదా రెండు ఉద్యోగాలు ఎందుకుంటాయో పిల్లలు నేర్చుకోవడానికి ఈ అధ్యయనాన్ని వాడుకొండి. చాలామంది తమ పోషణార్థం చేతులతో కష్టించి పనిచేస్తారు అదే సమయంలో వారు కాపరులుగాను, సువార్తికులుగాను యేసును సేవిస్తారు. యేసు కొరకు పని చేస్తారు.

పిల్లలు నేర్చుకొనే కార్యక్రమాలలో క్రింది వాటి నుండి ఏదైనా ఎన్నుకొండి.

**అపో.కా. 18:1-11**లో వ్రాయబడిన గుడారాలు తయారుచేసేవారి కథను ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ చదవాలి. దేవుడు అకుల ప్రిస్కిల్ల మరియు పౌలుల పనిని నైపుణ్యతను కొరింథు నగరంలో ఒక క్రొత్త సంఘం స్థాపించడానికి వాడుకొన్నాడు. వారు తమ జీవనాధారం కొరకు గుడారాలు కుట్టారు.

వీలైతే క్రింది పటాన్ని పిల్లలు గీయవచ్చు లేదా రంగులు వేయవచ్చు.



కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి.

- కొరింథులో బసచెయ్యడానికి పౌలుకు ఎక్కడ స్థలం దొరికింది? *(జవాబు : కొరకు 3వ వచనం చూడండి)*
- కొరింథులో ఉన్నప్పుడు పౌలు తన్నుతాను ఎలా పోషించుకొన్నాడు? *(3వ వచనం)*
- యూదులు తన మాటలు వినడానికి నిరాకరించినప్పుడు పౌలు ఏం చేశాడు? *(6వ వచనం)*
- కొరింథులో పౌలు బోధనలవల్ల కలిగిన ఫలితమేమి? *(8వ వచనం)*
- దేవుడు తన సేవను ఆశీర్వదిస్తున్నాడని పౌలుకు ఎలా తెలిసింది? *(9-10వ వచనాలు)*

### కథలోని భాగాలను నాటికగా ప్రదర్శించండి

పిల్లలు నాటికను సిద్ధపర్చేటప్పుడు వారితో సమయం గడపండి. అవసరమైతే దానిని చిన్నదిగా చేయండి.

**పెద్ద పిల్లలు లేదా పెద్దవారు** క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.

**అకుల ప్రిస్కిల్ల :** చేతిలో గుడ్డ మరియు సూది దారం పట్టుకొని కుడుతున్నట్టుగా నటించాలి.

**పౌలు**

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

**యూదులు**

**క్రిస్పు**

**అన్యులు.**

**నాటిక, మొదటి భాగం అ.కా. 18:1–4**

**కథకుడు :** కథలోని మొదటిభాగాన్ని చెప్పాలి. (1–4 వచనాలు) తర్వాత “అకుల ప్రిస్కిల్లలు ఏమో అంటున్నారు వినండి” అని అనాలి.

**అకుల :** కొంత గుడ్డను పౌలుకు ఇచ్చి “పౌలూ రా! మా వద్దనే ఉండు, మాతో కలిసి పనిచేయి. మేం చేసినట్టు నీవు కూడ గుడారాలు తయారుచేయి”

**ప్రిస్కిల్ల :** అవును నీవు కొరింథి పట్టణంలో బసచేసి దేవుని వాక్యం ప్రకటించడానికి కావల్సిన డబ్బును నీవు సంపాదించు కోవడానికి మేము సహాయపడ్తాం.

**పౌలు :** నా కాళ్ళమీద నేను నిలబడడానికి నాకు సహాయపడుతున్నందుకు వందనాలు. ఇలా పనిచేయడం వల్ల దేవుడు నన్ను ఎక్కడికి వెళ్ళమన్నాడో అక్కడికి వెళ్ళే స్వేచ్ఛ నాకు దొరుకుతుంది. నేను ప్రతి శనివారం సినగోగుకు వెళ్ళి బోధిస్తాను.

**నాటిక, రెండవ భాగం అ.కా. 18:5–11**

**కథకుడు :** కథలోని రెండవ భాగాన్ని చెప్పండి. (5–11 వచనాలు) తర్వాత ‘యూదులేమంటున్నారో వినండి” అని అనాలి.

**యూదులు :** గట్టిగా “పౌలూ! మేం నీ మాటలు వినం వెళ్ళిపో” అని అరవాలి.

**పౌలు :** తన బట్టల దుమ్ము దులిపివేస్తూ “మీ విషయంలో నాకింకే మాత్రం బాధ్యతలేదు. నేను అన్యుల వద్దకు వెళ్తాను. వారు యేసును గూర్చి వినడానికి ఇష్టపడుతున్నారు”.

**క్రిస్పు :** “పౌలూ, నీవిక సినగోగులో బోధించడానికి వీలులేదు. కాబట్టి మా ఇంటికివచ్చి బోధించు మా ఇల్లు దగ్గరే ఉంది.

**అన్యులు :** అన్యులమైన మేము క్రిస్పు ఇంటిలో పౌలు బోధను వినగలుగుతాం.

**క్రిస్పు :** “పౌలూ నీవు బోధించే సువార్తను నేను విన్నాను. నేను యూదుల సినగోగుకు అధిపతిని. కాని ఇప్పుడు నేను క్రీస్తును వెంబడించాలనుకొంటున్నాను” దయచేసి నాకు నా కుటుంబానికి బాప్తిస్మమివ్వు.

**పౌలు :** నేను ఇక్కడ ఈ కొరింథు పట్టణంలో ఉండడానికి నాకు సహాయపడిన మీకందరికి వందనాలు. భయపడవద్దని నాకు దేవుడు చెప్పాడు. ఎందుకంటే ఆయన ఇక్కడ అనేకులను రక్షించబోతున్నాడు.

**అన్యులు :** పౌలూ! మాకు బోధించడానికి కొరింథులో నిలిచి ఉన్నందుకు వందనాలు. మీ జట్టు చేసిన మంచి పనివల్ల మేమిప్పుడు యేసును వెంబడిస్తున్నాం.

**కథకుడు :** నాటిక అయిపోయినట్టు ప్రకటించి పిల్లలకు వందనాలు చెప్పండి.

ఒకవేళ పిల్లలు పెద్దల కొరకు ఈ నాటికను ప్రదర్శించినట్టయితే, మొదటి భాగంలోని ప్రశ్నలను వారు పెద్దలనడగవచ్చు. అలాగే తాము గీసిన పటాలను వారికి చూపించి, తాము కంఠస్థం చేసిన వాటిని చెప్పవచ్చు.

సంఘ నాయకులతో కలిసి పిల్లల కొరకు క్రింది ఏర్పాట్లు చేయండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- ఈ పాఠం ప్రారంభంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్దలనడిగే వీలు కల్పించండి.
- వారు సిద్ధం చేసుకొన్న కవిత లేదా పాట మొదలైనవి చెప్పే అవకాశం ఇవ్వండి.

దేవుని వాక్యం బోధిస్తూ గుడారాలు కుట్టడం మాత్రమే గాక ఇంకేం పనులు చేయవచ్చో పిల్లలనడగండి. (పిల్లలు స్వంతగా ఉదాహరణలు చెప్పేలా చూడండి)

**ఒక గుడారపు పటాన్ని గీయండి.**

- పిల్లలు దాన్ని చూసి గీసేలా చూడండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయ పడాలి.
- ఆరాధన సమయంలో వారు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి.
- మనకున్న పని నైపుణ్యాన్ని అకుల, ప్రిస్కిల్ల మరియు పౌలులవలె దేవుని కొరకు ఎలా ఉపయోగించవచ్చో ఈ పటం చూపిస్తుందని వారికి చెప్పాలి.



క్రైస్తవులు ఇతరులకు సహాయపడుతూ వారికి క్రీస్తును గూర్చి బోధిస్తూ తమను తాము పోషించుకొనేందుకు పనిచేయాలని పిల్లలకు వివరించండి. సువార్తను వివిధ ప్రదేశాలకు తీసుకొని వెళ్ళే వారికి కూడ వారు సహాయపడవచ్చు.

1 కొరింథి.10:31ని కంఠస్థం చేయండి.

2 థెస్స.3:7,8,9,10 వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్క వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

పెద్దపిల్లలు ఒక కవిత లేదా పాట లేదా చిన్న కథను వ్రాసే ప్రయత్నం చేయాలి. క్రైస్తవులు యేసును సేవిస్తూ తమ జీవనాధారం కొరకు ఏఏ పనులు చేస్తారో పిల్లలు తాము చూసిన వాటిని గూర్చి సాక్ష్యమివ్వవచ్చు.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా, నీవు మాకు అనేక సామర్థ్యాల నిచ్చావు. మాకున్న ప్రతి సామర్థ్యం మరియు ప్రతి నైపుణ్యం నీ కొరకు ఉపయోగించడానికి సహాయం చేయి. చిరునవ్వుతో పనిచేయడానికి, ఇతరులకు సహాయపడేందుకు మా పనిని ఉపయోగించడానికి అకుల, ప్రిస్కిల్ల మరియు పౌలుల వలె ఉండడానికి సహాయంచేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net